# హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకన్న

డోర్నకల్, అక్టోబర్ 3 : లఖీంపూర్ ఖేరి ఘటన మృతవీరుల బలిదానం సాక్షిగా కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా సీపీఎం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలన్నారు. ఎంఎస్‌పీ గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి, విత్తనాలు ఎరువులు ఉచితంగా సప్లై చేయాలన్నారు. స్వామినాథ్ కమిషన్ రిపోర్టును తక్షణమే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అంగోత్ వెంకన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బ వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు ఉప్పెనపల్లి శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు బొమ్మన అశోక్, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, జేవీఆర్, నవాబ్, రమేశ్, బాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్‌లో రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

### రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం

కేసముద్రం : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి బొబ్బాల యాకూబ్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో పూలే సెంటర్‌లో సీపీఎం, సీఐటీయూ, రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2021లో లఖీంపూర్ ఖేరిలో రైతుల హత్యాకాండకు కేంద్ర మంత్రి అజయ్ మిశ్రానే కారణమని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను వీడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, జల్లె జయరాజ్, కావటి నరసయ్య, ఏనుగు సూరారెడ్డి, కదిర రాజు, పోలెపాక యాకయ్య, కరుణాకర్, రమేశ్ పాల్గొన్నారు.



జగ్యాతండాలో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న బీఆర్ఎస్‌నాయకులు

## నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కురవి, అక్టోబర్ 3: నేడు ఎమ్మెల్యే రెడ్యానాయక్ రూ.20 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. కురవి, సీరోలు మండలాల్లో పర్యటించనున్న గ్రామాల్లో ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట లాలయ్య, జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి కోరారు. మండలంలోని జగ్యాతండాలో మంగళవారం నాయకులు, కార్యకర్తలతో కలిసి బీటీ రోడ్డు శంకుస్థాపన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రతి తండా, గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను ప్రజలు మరిచిపోవద్దన్నారు. రాబోయే ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవినాయక్, ఆలయ మాజీ చైర్మన్ బీ రామూనాయక్, మాజీ ఎంపీపీ జీ రాంచంద్రయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకట్యా నాయక్, శంకర్, రవి, వీరభద్రం, హామ్య, సురేశ్, భావుసింగ్ పాల్గొన్నారు.

## 13 వరకు ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

కురవి, అక్టోబర్ 3: తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) ఆధ్వర్యంలో వీరభద్రస్వామి జూనియర్ కళాశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఈ నెల 13 వరకు అడ్మిషన్ పొందవచ్చన్నారు. చదువు మధ్యలో ఆపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి చదువడానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. ఇంటర్ కోసం టెన్త్ పాసై 15 సంవత్సరాల వయసు పూర్తయినవారు అర్హులన్నారు. పూర్తి సమాచారం కోసం 9110799595, 9440115239 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శిస్తున్న విద్యార్థినులు

## సేంద్రియ వ్యవసాయ క్షేత్ర పరిశీలన

కురవి, అక్టోబర్ 3: మండలం నల్లెల్ల శివారు గాజాతండాలో రూరల్ అవేర్‌నెస్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రోగ్రాం(రావేప్)లో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వరంగల్‌కు చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ విద్యార్థినులు మంగళవారం సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. గాజాతండాకు చెందిన బాబూలాల్ మూడు సంవత్సరాలుగా చేస్తున్న సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతును అడిగి తెలుసుకున్నారు. కాగా బాబూలాల్‌ను పుణెలోని ధనవం కంపెనీ వారు ఆర్గానిక్ సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

## సీఎం కేసీఆర్ పాలనలో సమగ్రాభివృద్ధి

కురవి, అక్టోబర్ 3: సీఎం కేసీఆర్ పాలనలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ కృషితో డోర్నకల్ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ గుగులోత్ రవి అన్నారు. మండలంలోని నేరడ గ్రామ పంచాయతీ ఎస్సీ కాలనీలో మంజూరైన రూ.10 లక్షల సీసీ రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అన్నివర్గాలకు సుపరిపాలన అందిస్తున్న బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు ఓట్ల కోసం బురద చల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే సేవకుడు ఎమ్మెల్యే రెడ్యానాయక్, అన్నివర్గాల ప్రజల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. ఎవరెన్ని చెప్పిన కారు గుర్తును విస్మరించొద్దన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లెపాక మధు, నీలం నాగరాజు, వార్డు సభ్యులు మట్టి ఉపేందర్, కోలా మల్లేశ్, మడూరి యాకన్న, మాజీ సర్పంచ్ చొక్కయ్య, మాజీ ఉప సర్పంచ్ ఇద్దమ్మ, జక్కుల రమేశ్, ఉప్పలయ్య, నరేశ్, మహేశ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి

### బీఆర్ఎస్

## పట్టణ యూత్ అధ్యక్షుడిగా శ్రీకాంత్



కేసముద్రం, అక్టోబర్ 3 : బీఆర్ఎస్ కేసముద్రం పట్టణ యూత్ అధ్యక్షుడిగా రుద్ర శ్రీకాంత్‌ని నియమించినట్లు పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షుడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడారు. గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం అందించే పథకాలను ప్రజలు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తానని తెలిపారు. సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బీఆర్ఎస్ నాయకులు చిర్ర యాకాంతం గౌడ్, గుగులోత్ వీరూ నాయక్, కొత్తపల్లి వీరస్వామి, పాయిరాల శరత్, తొనుపునూరి సాయి, భీమానాయక్, తరాల వీరేశ్, చెల్లమల్ల కిరణ్, ఏదునూరి నరేశ్ పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ మృతి

మొగుళ్లపల్లి, అక్టోబర్ 3 : మండలంలోని కొర్కిశాల మాజీ సర్పంచ్ అప్పం మల్లక్క (60) సోమవా రం రాత్రి మృతి చెందారు. మల్లక్క 2008-2013 వరకు సర్పంచ్‌గా కొనసాగారు. కొద్ది రోజుల నుంచి ఆమె అనారోగ్యంతో చికిత్స పొందుతున్నది. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురి కాగా కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించగా చి కిత్స పొందుతూ మృతి చెందారు. జడ్పీటీసీ జోరుక సదయ్య, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఆ యా గ్రామాల సర్పంచ్‌లు ఆమె మృతదేహం వద్ద ని వాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరందించాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 3 : ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరందించాలని భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి అ న్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు ఫకీర్ గడ్డ, జంగేడు ప్రాంతాల్లో మంగళవారం ఆమె పర్యటించారు. కాలనీల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోడ్లపై ఉన్న పైప్ లైన్ గేట్ వాల్వ్‌లకు పైకప్పులు అమర్చాలని, లేదంటే చర్యలు తీసుకుంటామని మిషన్ భగీరథ సూపర్ వైజర్‌ను వెంకటరాణి హెచ్చరించారు. సైడ్ డ్రైనేజీ, రోడ్లపై ఉన్న చెత్తా చెదారం, మట్టిని వెంటనే తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో ముచ్చటించారు. ఆమె వెంట స్థానిక కౌన్సిలర్ ఆకుదారి మమత రాయమల్లు, యూత్ నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరాజుపల్లిలో చోరీ

ఏటూరునాగారం, అక్టోబర్ 3 : మం డలంలోని శంకరాజుపల్లిలో బుధవారం సాయంత్రం ఆత్కూరి రాంబాబు ఇంట్లో ఇద్దరు వ్యక్తులు చొరబడి రూ. 7,800 నగదు, 25 తులాల వెండి దోచుకెళ్లారు. బాధితుడు రాంబాబు తెలిపిన ప్రకారం ఆయన భార్య రమాదేవి, తల్లి లాలమ్మ కూలి పనికి, కుమారుడు రిషి బడికి వెళ్లారు. రాంబాబు తన సొంత పనిపై ఏటూరునాగారం రాగా సాయంత్రం వేళ ఎవరూ లేరని గుర్తించిన దొంగలు మాస్కులు ధరించి ఇంట్లోకి వెళ్లి బీరువాలో ఉన్న నగదు, వెండి అపహరించారు. ఈ క్రమంలో రాంబాబు కుమారుడు ఇంటికి వస్తూ వారిని గమనించి అక్కడే ఉన్న రాయి విసరడంతో వారు కత్తులు చూపించి పారిపోయారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్నట్లు రాంబాబు తెలిపారు.

## కేంద్ర మంత్రిపై చర్యలు తీసుకోవాలి

కురవి, అక్టోబర్ 3 : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లఖీంపూర్ ఖేరీలో నలుగురు రైతులు, ఒక విలేకరి మృతికి కారణమైన అశీశ్‌మిశ్రా తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు నల్లపు సుధాకర్, షేక్ మల్సూర్, పోతుగంటి మల్లయ్య, మాలోత్ కిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అజయ్ కుమార్ మిశ్రాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గుడిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వివిధ సంఘాల నాయకులు కట్ల కృష్ణయ్య, చెల్లగొల్ల మల్లయ్య, కొండబత్తుల వెంకన్న, బొజ్జ శ్రీను, పాశం వెంకన్న, గంధసిరి పద్మ, నిమ్మశెట్టి యశోద, బానోత్ రాజు పాల్గొన్నారు.

## 'ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో' పోస్టర్ ఆవిష్కరణ

చిల్పూరు, అక్టోబర్ 3: మండల కేంద్రంలోని ఫొటో గ్రాఫర్స్‌తో కలిసి, మండల ఫొటోగ్రాఫర్స్ అధ్యక్షుడు కేసోజు రాజేంద్రచారి ఆధ్వర్యంలో ఎస్సై బొల్లం వినయ్‌కుమార్ మంగళవారం 'ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 6,7,8 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించినున్న 'ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో'ను మండలంలోని ఫొటో గ్రాఫర్స్ వినియోగించుకోవాలని రాజేంద్రచారి సూచించారు.

## చెక్ డ్యామ్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన

తొర్రూరు, అక్టోబర్ 3 : ఆకేరు వాగుపై గుర్తూరు వద్ద నిర్మించిన అనకట్ట శిథిలావస్థకు చేరుకుని నీరు వృథాగా పోతున్నాయి. ఇక్కడ భారీ చెక్‌డ్యాం నిర్మాణానికి రూ.12.64 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఈ అనకట్టతో సుమారు 2 కిలోమీటర్ల మేర 8ఎంసీయూటీల సామర్థ్యం కలిగిన నీటి నిల్వ ఉంటుంది. ఆకేరు ప్రవాహ సమయంలో ఈ అనకట్ట ద్వారా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెం నుంచి రామన్నగూడెం వరకు అటు నుంచి నెల్లికుదురు పెద్ద చెరువులోకి సాగు నీరు అందడంతో పాటు చెరువుల్లోకి వరద నీరు చేరుతుంది. ఇక్కడ చెక్‌డ్యాం నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనున్నది. ఈ పనుల ప్రారంభానికి నేడు మంత్రి దయాకర్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. హరిపిరాల నుంచి తొర్రూరు వరకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. అలాగే తొర్రూరు, గుర్తూరు, హరిపిరాలలో బతుకమ్మ చీరెలు, క్రీడా సామగ్రి పంపిణీ చేయనున్నారు.

## పోలీసులకు చేరిన బోగస్ ఫైళ్లు

వరంగల్, అక్టోబర్ 3 : కమిషనర్ సంతకం ఫోర్జరీతో బోగస్ ఫైళ్లు సృష్టించి రూ.2.31 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న గ్రేటర్ వరంగల్ ము న్సిపల్ కార్పొరేషన్ సీనియర్ అసిస్టెంట్ బం డా అన్వేష్ ఉదంతం మలుపులు తిరుగుతోం ది. సుమారు 21బోగస్ ఫైళ్లను సృష్టించి అప్ప టి కమిషనర్ పమేలా సత్పతి సంతకాన్ని ఫోర్జ రీ చేసి రూ. 2 కోట్లకుపైగా దండుకున్న అన్వేష్‌ను విచారణ నిమిత్తం కస్టడీకి అప్పగించాలని మంగళవారం కోర్టులో మట్టెవాడ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీంతోపాటు చెక్కులు జారీచేసిన ఫైళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొన్నటి వరకు ఫైళ్లు కనిపించడం లేద ని బుకాయించిన బల్దియా అధికారుల నుంచి పోలీసులు బోగస్ ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రెండు రోజుల సెలవుల త ర్వాత అకౌంట్ సెక్షన్ నుంచి పోలీసులు కొన్ని డాక్యుమెంట్లను తీసుకున్నట్లు తెలుస్తోంది.

### కోర్టులో కస్టడి పిటిషన్

ఫోర్టరీ, బోగస్ ఫైళ్ల కుంభకోణం కేసులో సూత్రధారి బండా అన్వేష్‌ను కస్టడికి అప్పగించాలని మట్టెవాడ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రెండు, మూడు రోజుల్లో న్యాయమూర్తి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇప్పటికే పోలీసులు కేసుకు సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించారు.


**SRI KAKATIYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**

(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Waddepally Filterbed, Unikicherla Road, Hanumakonda, (TS) – 506 370
Cell No. 9246895795, 9246895797 Email : skipswarangal@gmail.com

**NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024**

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | SKIH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | SKIH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | SKIH1 |
| | 3. Industrial Pharmacy | 15 | 04 | SKIH1 |
| | 4. Regulatory Affairs | 15 | 04 | SKIH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- Secretary & Correspondent